నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
20 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## మాంసం ప్రియులారా

# జర భద్రం...!

- మాంసం ప్రియులారా జర భద్రం...!
- మనం తినే మాంసాహారం సురక్షితంమేనా.!.
- వైద్యాధికారులు అనుమతించిన మాంసాన్ని మనం తింటున్నామా?
- అపరిశుభ్రంగా మాంసం విక్రయ కేంద్రాలు.
- మలమూత్రాలు విసర్జన
- బహిరంగ ప్రదేశాల్లో, యథేచ్ఛగా చేపల విక్రయం.?
- కచ్చితంగా ఉండని తూకం
- కనిపించని అధికారుల తనిఖీలు









**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన మాంసం చేపలే విక్రయిస్తున్నారా, అధికారులు అనుమతించిన మాంసాన్ని మనం కొంటున్నామా, మనం తినే చాపలు మాంసం నాణ్యమైందేనా ఇదే మాంసాహార ప్రియులను వేధిస్తున్న ప్రశ్న. మాంసం విక్రయంలో మోసం దాగి ఉన్నట్లు ఈ మధ్యకాలంలో చాలా చోట్ల అధికారులు తనిఖీలు చేయగా నిల్వ ఉన్న, పాడైపోయిన మాంసం బయట పడిన విషయం అందరికీ తెలిసినదే. నాసిరకం, అనారోగ్యం జంతువుల మాంసాన్ని విక్రయిస్తున్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఐస్ ఫ్రీజర్లలో ఫ్రిజ్లలో మిగిలిపోయిన మాంసాన్ని, అలానే చచ్చిపోయిన కోళ్లను మటన్ చాపలు స్థానిక హోటల్కు తక్కువ ధరకే విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాంసాహారం పై చేపలు చికెన్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టిన దకాలలే లేవు. వెటర్ని విభాగాలు ఫుడ్ సేఫ్టీ అధికారులు మధ్య సమన్వయ లోపంతో నాసిరకం నాణ్యత లోపించిన మాంసాల విక్రయం జోరుగా సాగుతున్నాయన వినికిడి. ఎక్కడపడితే అక్కడ శుభ్రత లేని చోట చేపలు అమ్మడం వల్ల కూడా అనేక రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. మరీ ముఖ్యంగా సత్తెనపల్లి పట్టణంలో మురికి కాలువల పక్కన, మలమూత్రాలు విసర్జించే స్థలాలలో చాపల విక్రయం జరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అలా అని ఆదివారాలు చచ్చిన కోళ్ళు కూడా చికెనుగా అమ్ముతున్నారని అనధికారికంగా అధికారికంగా నిర్వహిస్తున్న చేపలు మాంసం విక్రయ కేంద్రాలు నిబంధనలను పాటించకుండా ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని మాటలు వినిపిస్తున్నాయి. అపరిశుభ్ర ప్రదేశాల్లో అమ్మకాలు చేయటం అపరిశుభ్రమైన నీటిలోని మాంసాన్ని శుభ్రపరిచి అదే నీటిలో పదేపదే ముంచుతూ విక్రయాలు చేస్తున్నరని, దుకాణాల్లో ఈగలు, దుర్గంగా భరితంగా ఉన్న, ఎటువంటి చర్యలు సంబంధ శాఖ అధికారులు తీసుకోకపోవడం బాధాకరం. ఇదిలా ఉంటే మరోపక్క కాటాలో మోసం కూడా పాల్పడుతున్నారు కొందరు వ్యాపారస్తులు. అనారోగ్యంగా ఉన్న గొర్రెలు మేకల నుంచి మోసాన్ని విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి తీసువకెళుతున్నారు కొందరు వ్యాపారస్తులు. ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా పుట్టుకొస్తున్న చికెన్ మటన్ సెంటర్లకు ఎటువంటి అనుమతులు ఉండటం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే పశు వైద్య అధికారులు ఆరోగ్యకరమైనవి అని ధృవీకరించిన జంతువుల్ని వధించి ఆపై వెటర్నరీ డాక్టర్ ముద్ర వేసిన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని నిబంధనలో ఉన్న వాటిని అమలు చేసేవారు కరువయ్యారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యంలో ఉన్న వయసు మిగతా 3వ పేజీలో

---

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ వైకాపా నేత, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. తెదేపాలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలం నుండి ఆయన వైకాపాతీరు పట్ల తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. అంతేకాకుండా 2019, 2024 లో చిలకలూరిపేట అసెంబ్లీ వైకాపా టికెట్ ఆశించి ఆయన భంగపడ్డారు. ఎమ్మెల్సీ తో పాటు మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చిన ఆనాటి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్రికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించారు. అంతేకాకుండా చిలకలూరిపేటలో స్వపక్షంలో విపక్షంలో వ్యవహరించిన ఎమ్మెల్యే విడుదల రజనీకి మంత్రి పదవి ఇవ్వడం మర్రి రాజశేఖర్ ను మరింత అసహనానికి, ఆగ్రహానికి గురి చేసింది. గత కొంతకాలం ఉంది ఆయన పదవికి రాజీనామా చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. చివరికి బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది. వైకాపా ఆవిర్భావం నుంచి జగన్ కు సన్నిహితంగా ఉన్న ముగ్గురు వైకాపా నేతలు పార్టీని వీడటంతో గుంటూరు జిల్లాలో ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే పార్టీని వీడిన వారిలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తదితరులు ఉన్నారు..



- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

వైసీపీకి పల్నాడు జిల్లాలో మరో బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. గత కొంతకాలం నుంచి మర్రి వైసిపి అధిష్టానంపై గుర్రుగా ఉన్నాడని వార్తలు వస్తున్నాయి. దీనిపై గతంలో జోరుగా చర్చిలో కూడా సాగాయి. మర్రి తన రాజీనామా లేఖను స్పీకర్ కు పంపించారు. ఇప్పటికే వైసీపీకి నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీలో మిగతా 3వ పేజీలో

- పల్నాడు జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్
- వైకాపా జెండా వదిలేస్తున్న సీనియర్ నేతలు
- తెదేపాలో చేరేందుకు మర్రి యత్నం!

---



# మిర్చిని తగలబెట్టిన దుండగులు

### 50 క్వింటాళ్ల మిర్చి మండి దగ్ధం
### రూ.6 లక్షలు ఆస్తి నష్టం

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కారంపూడి మండలం, లక్ష్మీపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి మిర్చి మండేకు నిప్పంటించారు. బాధిత రైతు వజ్రాల సురేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మీపురం గ్రామంలో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని.. మిర్చి పంట వేసి రెండవ కోత పూర్తి చేసి మార్కెట్ కు తరలించేందుకు 50 క్వింటాళ్ల ఎండు మిర్చిని కల్లంలో నిల్వ చేశాడు. దీంతో అర్ధరాత్రి దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, రాజేంద్రనగరం నుండి బతుకు తెరువు కోసం.. గత 20 సంవత్సరాల క్రితం.. సొంత గ్రామాన్ని వదిలిపెట్టి.. లక్ష్మీపురం వచ్చి.. కౌలు పొలం వేసుకుంటూ కుటుంబ జీవన మిగతా 3వ పేజీలో

# మిర్చి రైతుల కళ్లలో కారం కొట్టారు

- వైసీపీ హయాంలో గుంటూరు మిర్చి యార్డులో తీవ్ర అవినీతి
- అసెంబ్లీలో నిప్పులు చెరిగిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గుంటూరు మిర్చి యార్డులో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయంపై అసెంబ్లీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తప్పుబట్టారు. కర్షకుల చెమట చుక్కల కష్టాన్ని పెద్ద మనసుతో ఆలకించింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బుధవారం అసెంబ్లీ వేదికగా గుంటూరు మిర్చి యార్డులో రైతుల స్థితిగతులపై ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పదునైన ప్రసంగమిచ్చారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి పాలకులు, అధికారులు కలిసి మిర్చియార్డులో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటికే రూ.347 కోట్ల అవినీతిపై విచారణ చేపట్టామని వెల్లడించారు. మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వచ్చిన ఎక్స్ గ్రేషియాలోనూ దోచుకున్నారని వివరించారు. ఈనాం విధానాన్ని పక్కనపెట్టి రూ.160 కోట్లు రావాల్సిన సెస్ ను రూ.80 కోట్లకు చూపించారని తెలిపారు. వైసీపీ వాళ్ల బంధువులు, మిత్రులకు 287 లైసెన్సులను అక్రమంగా కట్టబెట్టారని, ఇందులోనూ దోపిడీ జరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ కాటాల్లోనూ తేడాలు ఉన్నాయని, కమిషన్ తీసుకున్న ఏజెంట్లు ఐపీలు పెట్టి రైతులను ముంచారని సభాపతి దృష్టికి తీసుకొచ్చారు. దుకాణాల అద్దెల్లోనీ మాయాజాలం చేశారని, అప్పటి మార్కెట్ యార్డు చైర్మన్ అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మిర్చి యార్డులో అవినీతిపై విచారణ చేపట్టారని, మిర్చి రైతులకు అండగా నిలిచేందుకు అనేక చర్యలు తీసుకున్నారని వివరించారు.

## పత్తి రైతు ఆత్మహత్య



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం ఐదో మైలుకి చెందిన మిల్లు యజమాని పత్తి కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నాడని ప్రత్తిపాడు మండలం పాత మల్లయ్య పాలెం కు చెందిన కాసు నాగిరెడ్డి బుధవారం సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుని భార్య ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ప్రత్తిపాడు ఎస్ఐ నాగేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన కార్డ్స్ సంస్థ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మహిళలు తమ కాళ్ళపై తాము నిలిచే విధంగా కార్డ్స్ సంస్థ మహిళలకు శిక్షణ ఇచ్చి వాళ్ల అభివృద్ధి కొరకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. మహిళలు ఉపయోగించుకోవాలని కాడ్స్ సంస్థ డైరెక్టర్ యం స్వర్ణలతాదేవి అన్నారు. క్రాక్ స్కూల్లో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమం క్రాక్ స్కూల్ హెచ్ఎం పి లతా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందనీయమని ఆయన అన్నారు.కార్డ్స్ సంస్థ డైరెక్టర్ కె మేరీ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ మహిళా అభివృద్ధి కి కృషి చేస్తున్నదని, లెనిన్ నగర్ లో 9మందికి కుట్టు మిషన్లు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్వైజర్ ఆర్ అనిత మాట్లాడారు అలాగే ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఉపాధ్యక్షులు షేక్ సైదా, టీడీపీ మస్తాన్ వలి,కొట్టు భాష, 294 బూత్ కన్వీనర్ పటాన్, ఖాసింసా, స్కూలు ఉపాధ్యాయులు దయామని, సునీత, షేక్ అబ్దుల్ రహీం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొల్లిపరలో వర్క్ ఫ్రం హోం సర్వేని పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కొల్లిపర 1 వ సచివాలయం పరిధిలోని గృహాలలో ఎన్ సి డి – 3.0 నమోదు, వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే మరియు పి 4 సర్వే పై సేకరిస్తున్న ఫీడ్ బ్యాక్ విధానాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పరిశీలించారు. తొలుత కొల్లిపర 1 వ సచివాలయం పరిధిలో నివాసం వుంటున్న జొన్నల శ్రీనివాస రెడ్డి ఆరోగ్య సమస్యలపై యాప్ లో నమోదు చేస్తున్న వివరాల తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారి ఎత్తు , బరువు కొలతలను యాప్ లో నమోదు చేయడం , అలాగే రక్తపోటు , మధుమేహం టెస్ట్ లు నిర్వహించి వాటి వివరాలను యాప్ లో నమోదు చేయడాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి సూచనలు చేసారు. ఎన్ సి డి –3.0 కార్యక్రమం క్రింద కుటుంబంలోని సభ్యులందరి ఆరోగ్య పరీక్షలు చేసి కాన్సర్ , డయాబెటిక్ , బిపి వంటి జబ్బులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా నమోదు అయిన వివరాల ఆధారంగా వారికి చికిత్సను అందించి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. కావున కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను యాప్ నందు నమోదు చేయడంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా కాన్సర్, రక్తపోటు , మధుమేహం వంటి జబ్బులకు చికిత్స పొందుతూ వుంటే వాటి వివరాలను కూడా పొందుపరచాల్సి వుంటుందన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఇంటింటికి వెళ్ళి కుటుంబంలోని అందరి సభ్యుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం అదే సచివాలయం పరిధిలో నివాసం వుంటున్న శ్రీమతి శాంతి గారి ఇంటిలో చేపడుతున్న వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే మరియు పి4 సర్వే పై ఫీడ్ బ్యాక్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు సర్వే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవల ప్రభుత్వం గృహ నిర్మాణాలకు ఎస్సీ, ఎస్టీ లకు అందిస్తున్న అదనపు సహాయాన్ని కొల్లిపర గ్రామంలో ఎంత మందికి అందించాల్సి వుందని హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఫీవుల్లా ఖాన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని పొందేందుకు 65 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని , వారిలో ఇప్పటి వరకు 14 మంది వివరాలు నమోదు పూర్తి అయిందని , మిగిలిన 51 మందికి పథకం వివరాలు తెలియజేసి ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. త్వరితగతిన వివరాలు నమోదు చేసి ఈ అదనపు ఆర్థిక లబ్ధి లబ్ధిదారులకు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మీ డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ, కొల్లిపర తహశీల్దార్ సిద్ధార్థ , యంపీడిఓ విజయలక్ష్మీ, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. రోహిణి రత్నశ్రీ , అడిషనల్ డియం అండ్ హెచ్ ఓ డా. అన్నపూర్ణ , సిహెచ్ఓ కళ్యాణి , ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధు సుధాన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు ఆర్వోబీలకు ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు హోదా

- ఎల్సీ నెం: 3& 6ల భూ సేకరణకు మార్గం సుగమం
- నిర్మాణాలకు కలిసొచ్చిన 5 నెలల సమయం
- కేంద్రం గెజిట్ విడుదల, కలెక్టర్ చేతికి భూసేకరణ బాధ్యతలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు: రైల్వే ప్రాజెక్టుల్లో భాగంగా గుంటూరు నగరానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు, పెదపలకలూరు–పేరేచర్ల ఆర్వోబీలను ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా గుర్తి పునిస్తూ కేంద్ర గృహ మరియు పట్టణాభివృద్ధి శాఖ గెజిట్ నోటిఫికేషన్ ను బుధవారం విడుదల చేసింది. ఎల్.సీ. నెంబర్:3 గుంటూరు–కృష్ణా కెనాల్ : గుంటూరు–నంబూరు స్టేషన్ల మధ్య నాలుగు లైన్ల ఆర్వోబీ నిర్మాణాన్ని, అలాగే ఎల్.సి. నెంబర్: 6 గుంటూరు – నడికుడి : నల్లపాడు – బండారుపల్లి స్టేషన్ల రెండు లైన్ల ఆర్వోబీ నిర్మాణాన్ని అధికారికంగా ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా గుర్తించినట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. 1989 రైల్వే చట్టంలోని సెక్షన్–2 క్లాజు(37–ఏ) ప్రకారం ఈ నోటిఫికేషన్ విడుదల చేసిన నాటి నుంచి అమలులోకి వచ్చేలా ప్రజా ప్రయోజనార్థం జాతీయ మౌలిక సదుపాయాలను అందించేందుకుగానూ గుంటూరు జిల్లాలో భూ సేకరణ జరిపేందుకు ఈ ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు ఉపకరిస్తుంది.

**ఉపయోగాలు**

సాధారణంగా ఆయా ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాల చేతికి కేంద్రం అప్పగిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పలు సంబంధిత శాఖలకు నివేదికలను పంపి, పూర్తి అనుమతులు పొందిన అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. ఆ తర్వాత కేంద్రం నుంచి అనుమతులు పొందాలి. ఈ పూర్తి ప్రక్రియకుగానూ సుమారు 5–6 నెలల సమయం పడుతుంది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పలుమార్లు సంప్రదించి, భూ సేకరణ కోసం జరిగే ప్రక్రియలో అత్యంత విలువైన 5–6 నెలల సమయం వృథా అవుతుందని, ఆ కాలయాపనను తగ్గించేందుకు సహకరించాలని విన్నవించారు. స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి ఆ రెండు ప్రాజెక్టులను ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులుగా గుర్తింపునిస్తూ గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేశారు. గుంటూరు నగరాభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కి అలాగే గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ డి. మనోహర్రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ కి ఈ సందర్భంగా పెమ్మసాని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణను ప్రారంభించిన సిఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ భవిత




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా పల్నాడు జిల్లాలోని రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామం నందు నెల రోజుల ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి ఎస్ ఆర్ డైరెక్టర్ : డా " బి బబిత పాల్గొని మాట్లాడుతూ.. నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందించడంతోపాటుగా అనేక సామాజిక సేవ శిక్షణ కార్యక్రమాలు సి ఎస్ ఆర్ ద్వారా నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు కొండమూడు గ్రామంలోని ముస్లిం మైనార్టీ మహిళలకు ప్రత్యేకంగా జుట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. అలాగే మహిళలు ఈ శిక్షణను సద్వినియోగంపరచుకొని ఆర్థికంగా తమ కళ్ళ పై తాము నిలబడాలని కోరారు. మహిళ అభివృద్ధి సమాజాభివృద్ధికి దోహదపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మందూరు వెంకటరమణ, శిక్షకురాలు పి దుర్గా, కె ఎన్ ఆర్ విద్యాసంస్థలు కొండమోడు–పిడుగురాళ్ల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మహిళలు 50 మంది మహిళలు మొదటి రోజు శిక్షణ కొరకు నమోదు చేసుకోవడం జరిగినది.

# ఆటోలో ఓవర్ లోడ్- భారం అంతా నీదే గాడ్

- వ్యవసాయ కూలీల ప్రాణాలతో చలగాటమాడుతున్న ఆటోవాలా
- కాసుల కోసం కక్కుర్తిపడి అధిక లోడ్



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్**

గుంటూరు నుండి పరుచూరు వెళ్లే రోడ్డుపై ఆటోవాలాలు ప్రయాణికులతో రివ్వున దూసుకుపోతున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవసాయ కూలీలను ఆటోలో ఎక్కించుకొని అత్యంత వేగంగా ఈ రోడ్డుపై ఆటోలు వెళ్తున్నాయి. ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు దొరుకుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ పనులు ప్రారంభమైన తరుణంలో పొట్టకూటి కోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లి పనులు చేసుకుని వస్తున్న వ్యవసాయ కూలీలతో చలగాటమాడుతూ రెండు ఆటోలలో ఎక్కించవలసిన జనాన్ని ఒక ఆటోలో ఎక్కించి అధిక లోడుతో వ్యవసాయ కూలీలను తీసుకువెళ్తున్నారు గతంలో ఎంతోమంది అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేసిన మారని ఆటో వాలా తీరు. ఆటో డ్రైవర్లు వాళ్ల జేబులు నింపుకోవడానికి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించి ఆటోవాలా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రవాణా శాఖ అధికారులులను ప్రయాణికులు కోరుతున్నారు.

# అడిగొప్పులలో లెదర్ పార్క్, లిక్యాప్ భూముల పరిశీలన

**పరిశీలించిన చైర్మన్ పిల్లి మాణిక్యరావు**



**మాచర్ల, మేజర్ న్యూస్ :** లిడ్ క్యాప్ చైర్మన్ మరియు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావులి పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అడిగొప్పుల గ్రామంలోని లెదర్ పార్కును, లిడ్ క్యాప్ భూములను బుధవారం పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. 2003లో చర్మకారుల జీవన విధానాన్ని మెరుగుపరచడం కోసం చంద్రబాబు నాయుడు గారు ఆలోచించి 34 ఎకరాల 63 సెంట్లు భూమిని కేటాయించడం జరిగింది. 2004లో పల్నాడు ప్రాంతంలో ఉన్న చర్మకారులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం కోసం శిక్షణ కేంద్రాన్ని నిర్మించి, కోట్ల రూపాయల విలువచేసే మిషనరినీ ఏర్పాటు చేసి వేలాది మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన అనుయాయులకు లిడ్ క్యాప్ భూములను కట్టబెట్టాలని చూశాడు. దానిలో భాగంగానే జగనన్న లే అవుట్ల పేరుతో 15 ఎకరాలు ఇవ్వగా.. మరో 4 ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారు. చర్మ పరిశ్రమ అభివృద్ధి కోసం చంద్రబాబు గారు కేటాయించిన భూములను జగన్ తన అనుయాయులకు, బినామీ పేర్లకు కేటాయించడం పట్ల ఆనాడు ఉద్యమించిన మమ్మల్ని జగన్ అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టడం జరిగింది. ఈరోజు లిడ్ క్యాప్ చైర్మన్ హోదాలో అడిగొప్పులలోని లిడ్ క్యాప్ స్థలాన్ని పరిశీలించగా అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వకపోగా ప్రాజెక్ట్ ను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. నిజమైన పేదలు ఎవరైనా ఉంటే వారికి అన్యాయం జరగకుండానే భూమిని పరిరక్షించాలని ఆదేశించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న చర్మకారుల జీవనం మెరుగుపరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు.

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఈయన కీలక నేతగా ఉన్నారు. రాజశేఖర్ పార్టీని వీడి వెళతారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొద్దిరోజుల కిందట ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి మర్రి రాజశేఖర్ రాలేదు. దీంతో ఆయన రాజీనామా చేస్తారని వార్తలకు బలం చేకూరింది. వైసీపీ ఆవిర్భావం నుంచి రాజశేఖర్ ఆ పార్టీలో ఉన్నారు. 2014లో రాజశేఖర్ కు చిలకలూరిపేట టికెట్ ఇవ్వగా పత్తిపాటి పుల్లారావు పై ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయనకు సీటు ఇవ్వకుండా.. చిలకలూరిపేట టికెట్ ను విడుదల రజని కి కేటాయించారు. దీంతో అసంతృప్తిగా ఉన్న ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. చెప్పినట్టుగానే సమయం వచ్చినప్పుడు ఆ పదవిని కట్టబెట్టారు. విడుదల రజినికి ఈ మధ్యకాలంలో చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జి బాధ్యతలు అప్పచెప్పారు. తన సొంత నియోజకవర్గంలో మళ్లీ రజిని తీసుకురావడంపై రాజశేఖర్ తీవ్ర అసంతృప్తి చెందినట్లు సమాచారం. దీంతో ఆయన పార్టీకి రాజీనామా చేశారు. రాజశేఖర్ టీడీపీలో చేరతారని ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. టీడీపీ నేతలతో కొంతకాలంగా ఆయన టచ్ లో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉందిగా ఇదే ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి మోపిదేవి వెంకట రామారావు కూడా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి గత నాలుగు నెలల క్రితం తెలుగుదేశం పార్టీలో చేరి. ప్రస్తుతం క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా చేయడానికి వైసిపి అధిష్టానం వ్యవహరించిన తీరే ప్రధాన కారణంగా చెబుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మర్రి రాజశేఖర్ కు చిలకలూరిపేట టికెట్ నిరాకరించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల రజనీకి ఆ స్థానాన్ని కేటాయించారు. అయితే ఎన్నికల ప్రచార సమయంలో రజనీని గెలిపిస్తే ఎమ్మెల్సీ తో పాటు మంత్రి పదవి ఇస్తానని వైయస్ జగన్ నాటి ఎన్నికల ప్రచారంలో రాజశేఖర్ కు హామీ ఇచ్చారు. అయితే ఈ హామీ ఎమ్మెల్సీ వరకే పరిమితమైంది. అంతేకాకుండా స్వపక్షంలో విపక్షంలా వ్యవహరించిన చిలకలూరిపేట ఎమ్మెల్యే విడుదల రజనికి జగన్ మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వటంతో మర్రి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అయితే వైకాపా అధికారంలో ఉండటంతో ఆయన కక్కలేక మింగలేక మిన్న కుండిపోయారు. అంతేకాకుండా మంత్రివర్గంలో స్థానం దక్కడంతో వైకాపాలో ఉన్న మర్రి అనుచరులు నిరాదరణకు గురికావటం ఆయనకు ఆగ్రహం తెప్పించింది. ఈ విషయం అప్పట్లో అనేకసార్లు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఆయనకు సరైన సమాధానం దక్కలేదు. అప్పుడే మం ఎమ్మెల్సీ పనికి రాజీనామా చేయాలని ఆయన భావించినా వైకాపా నాయకులు వారించారు. ఇదిలా ఉండగా 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఉన్న విడుదల రజిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మార్చి ఎన్నికల్లో అక్కడి టికెట్ ఆమెకు కేటాయించారు. దీంతో మర్రికి చిలకలూరిపేట టికెట్ దక్కుతుందని ఆయన అనుచరులు అప్పట్లో ప్రచారం చేశారు. కానీ అప్పటి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి చిలకలూరిపేట టికెట్ ను గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడుకు కేటాయించడంతో మర్రి మరింతగా రగిలిపోయారు. దీంతో 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైకాపాను వీడి తెదేపాలు చేరాలని భావించారు. ఇటీవల విడుదల రజిని గుంటూరు నుంచి మళ్లీ చిలకలూరిపేట ఇన్చార్జిగా వైకాపా నియమించింది. ఇలా ఉంటే తన రాజకీయ భవిష్యత్తు శూన్యం అవుతుందని భావించిన మర్రి ఎట్టకేరకు వైకాపాను వీడారు. ఇది ఇలా ఉండగా. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బలమైన మరో వైకాపా నేత రావి వెంకటరమణ కు కూడా వైకాపాలో. ఆదరణ లేకపోగా, అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. దీంతో వైకాపా ఆవిర్భావం నుంచి పార్టీ జెండా. మోసి జగన్ కు అండదండగా ఉన్న. రావి వెంకటరమణ కూడా ఎన్నికల ముందే వైకాపాను వదిలి తెదేపాలో చేరారు. జగన్ విధానం మారకపోవడంతో వైకాపా ఆవిర్భావం నుంచి జెండా మోసిన అనేకమంది సీనియర్ నేతలు పార్టీ వదిలి వేరే పార్టీలో చేరుతున్నారు. దీంతో రాను రాను ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా పార్టీ బలహీనపడుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వద్ద మూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్స్టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధన రావు చిలుకోటి అనే అధ్యాపకుడికి టెక్స్టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "క్యారక్టరైజేషన్ ఆఫ్ టైఫా అంగస్టీఫోలియా ఏ లీఫీ ఫైబర్స్ ఎక్స్ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ టెక్నికల్ టెక్స్టైల్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్ నాయుడు గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1 ఎస్సీఐ, 1 స్కోపస్ పేపర్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధన రావు చిలుకోటిను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతనే కిడ్నాప్, చోరీలు ఎక్కువ అన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హత్యలు, చోరీలు, కిడ్నాప్ వంటి అక్రమ కార్యక్రమాలు జరుగుతున్నాయని వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పోలీసులు ఈ ఘటనలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు ప్రజల భద్రతకు తీవ్రంగా విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రక్షణకు, వారి న్యాయాన్ని సాధించేందుకు పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజలకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత మరియు పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి. దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

## మాంసం ప్రియులారా జర భద్రం...!

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ నిరసించి చనిపోయిన కోళ్లు గొర్రెలు, మేకలు, పందులను వధిస్తూ అధికారుల పరీక్షల్లో అనుమతులు లేని మాంసాలని వికరిస్తున్నట్లు సమాచారం. ఎటువంటి అనుమతులు తనిఖీలు లేకుండా అపరిశుభ్రమైన, అనారోగ్యకరమైన మాంసం అమ్మకాల వలన ప్రజారోగ్యం దెబ్బతింటమే కాక కొన్ని సందర్భాల్లో డయేరియా కలరా బర్డ్ ఫ్లూ తదితర వ్యాధులు ప్రబులుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్యకాలం బోర్డుతో అందరూ మటన్ వైపుకు వెళ్లారు. ఇదే అదనగా కొందరు అనారోగ్య కరమైన, ఓట్టి పోయిన, ఆరోగ్యంగా లేని గొర్రెలు మేకల మాంసాన్ని అవుతున్నారు. నాసిరకం నిల్వ ఉంచినట్లు అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు వెటర్నరీ వైద్యులకు సమాచారం ఇచ్చి చర్యలు తీసుకొని ప్రజలు అధికారులకు సహకరించాలి.

## మిర్చిని తగలబెట్టిన దుండగులు

(మొదటి పేజీ తరువాయి)

సాగిస్తుంటాము. ఎప్పటి లాగానే.. మిర్చి పంట వేసుకుంటూ జీవనం సాగిస్తుండే వాళ్ళము.. ఈ ఏడాది కూడా నే.. యధావిధిగా 5 ఎకరాలు మిర్చి పంటను సాగు చేశాను.. ఇక రేపు మిర్చి అమ్మకానికి గుంటూరు తీసుకెళ్దామని సమయంలోనే.. దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. రూ. ఆరు లక్షలు వరకు అస్తి నష్టం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు పని చేసుకుంటే గడవని పరిస్థితిలో.. ఇప్పుడు ఎలా అప్పు తీర్చాలో అర్థం కాని.. పరిస్థితుల్లో ఉండిపోయామని కుటుంబ సభ్యులు తెలిపారు. మాకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఇక చావు మాకు శరణ్యం అంటూ బాధితులు తెలిపారు.

## నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలి

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

అన్న క్యాంటీన్లలో ప్రతిరోజు నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను ప్రతిరోజు నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలన్నారు. క్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. ప్రజలు క్యాంటీన్ లో అందే ఆహారంపై తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ చేయవచ్చన్నారు.

## శతవసంతాల సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



దుగ్గిరాల, మేజర్ న్యూస్. దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు తుమ్మపూడి గ్రామంలో గల కెవిఎస్ హైస్కూల్ శతవసంతాల సాంస్కృతిక ఉత్సవాలు వచ్చేనెల 12 ,13వ తేదీల్లో నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు నిర్ణయించినట్లు పాఠశాల కమిటీ గౌరవ అధ్యక్షులు సూర్యదేవర భరత కుమార్ తెలిపారు. బుధవారం కే వి ఎస్ హై స్కూల్ శతవసంతాల సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాన్ని దుగ్గిరాలలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ నాటకం, నాటికలు ,కోలాటాలు, జానపద నృత్యాలు, అభ్యుదయ గీతాలు, ఏకపాత్రలు తదితరవి ఉంటాయని తెలిపారు. ఈ కమిటీకి గౌరవాధ్యక్షులుగా సూర్యదేవర భరత్ కుమార్, అధ్యక్షులుగా చి లువూరు శేషగిరిరావు , ప్రధాన కార్యదర్శిగా పిల్లి ప్రభాకర్ రావు ,కోశాధికారిగా పీవీ నరసింహారావు, తదితరులు పాల్గొని ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు గ్రామానికి సంబంధించిన డాక్టర్ కొప్పుల అశోక్ ఆనంద్, ప్రభాకర్ రావు , పీవీ నరసింహారావు, మండల ప్రజా సంఘాల నాయకులు జెట్టి బాలరాజు, మరియదాసు, జీవి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ 12వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథిగా సినీ నటులు అజయ్ గోష్ ,విశిష్ట అతిథులుగా నాన్నపనేని నాగేశ్వరావు ,దర్శకులు వైయస్ కృష్ణేశ్వర రావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి పాల్గొంటారన్నారు . 12వ తేదీ న ప్రజా నాట్యమండలి చే. కనువిప్పు నాటిక, హైస్కూల్ విద్యార్థులు,. గ్రామ మహిళలతో కోలాటం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. తదనంతరం సీనియర్ కళాకారులకు వివిధ రంగాల నిష్ణాతులకు అతిథులకు. చిరు సత్కారం ఉంటుందని ఈ కార్యక్రమానికి మండలంలోఉన్నటువంటి కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు..

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు క్వింటాకు 7000 రూపాయలు నష్ట పరిహారం అందజేయాలి.. : ఏపీ రైతు సంఘం డిమాండ్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు ఒప్పందం ప్రకారం నష్టపరిహారాన్ని అందచేయాలని ఏపీ పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు బుధవారం డిమాండ్ చేశారు. దుగ్గిరాల పసుపు యార్డులో శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదానికి నష్టపోయిన పసుపు రైతు. లుఏప్రిల్ మొదటి వారంలో జరిగిన ఒప్పందం ప్రకారము క్వింటాకు 7000 రూపాయలు నష్టపరిహారం అంద జేయాలని కోరారు.ఈ మేరకు జనరల్ సమావేశం జరిగిందన్నారు. దుగ్గిరాల యార్డు లో జరిగిన సమావేశంలో జొన్న శివశంకర్ పాల్గొని మాట్లాడుతూ శుభమహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. రైతు సంఘ పోరాట ఫలితంగా రైతులకు కింటాకు 20 24 అక్టోబర్ 7న రాష్ట్ర మార్కెట్ ప్రధాన కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమనాయుడు అధ్యక్షతన రైతులు, కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం ,మార్కెడ్ అధికారులు ,సబ్ కలెక్టర్ సమక్షంలో ఒప్పందం. కుదిరింద న్నారు.ఈ ఒప్పందం ప్రకారం 296 మంది రైతులకు 15 కోట్ల బీమా మంజూరు అయినదని మరో 173 మంది రైతులు, ట్రేడర్స్‌కు ఇన్సూరెన్స్ రావాల్సి ఉందన్నారు. అలాగే కోల్డ్ స్టోరేజ్‌కు సంబంధించిన సరుకు ప్రమాదంలో దగ్ధమైందని దానికి సంబంధించిన నష్టపరి హారం, బిల్డింగ్ ఫండ్కు సంబంధించిన పరిహారం పైన ఇన్సూ రెన్స్ నుండి స్పష్టత రావాల్సి ఉందన్నారు .ఈ మొత్తం ఈ నెలలోపు పరిహారం వచ్చేలా ప్రభుత్వం ,ఇన్సూరెన్స్ కంపెనీ పై ఒత్తిడి తీసుకురావాలని శివశంకర్ కోరారు .ఇన్సూరెన్స్ సొమ్ము ప్రభుత్వం ఇస్తానన్న నష్టపరిహారం వెంటనే ఒకే మొత్తంగా క్వింటాకు 7000 రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు .ఎం శివ.సాంబి రెడ్డి మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ లో పసుపు దగ్ధమైన నాటికి ధర పదమూడు వేల రూపాయలు ఉన్నదని, సమస్య పరిష్కారం కొరకు రైతాంగం నష్టపోయిన క్వింటా 7000 రూపాయలు నష్టపరిహారానికి అంగీకరించటం అయిందని వెంకటరామయ్య అన్నారు. అగ్నిప్రమాదం ద్వారా పసుపు రైతులు నష్టపోగా తదుపరి వచ్చిన వరదలకు మరింత అప్పులతో కూడిపోయా ర న్నారు. ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతు సంఘ నాయకులు బాలరాజు అమ్మిరెడ్డి ,శ్రీహరి ,భాస్కర్ రెడ్డి వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వాయర్ల నుండి అనధికారికంగా త్రాగునీటిని తరలించరాదు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:

గుంటూరు నగరపాలక సంస్థ రిజర్వాయర్ల నుండి అనధికారికంగా త్రాగునీటి తరలింపుని నిలిపివేయాలని, తమ రోజువారీ పర్యటనల్లో, ఆకస్మికంగా రిజర్వాయర్లను తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపును పరిశీలించి, రిజిస్టర్ ప్రకారం ఆయా ట్యాంకర్లు నీటి సరఫరా చేసినట్లు నమోదు చేసిన ప్రగతి నగర్ కు నేరుగా వెళ్లి స్థానికులను అడిగి తెలుసుకొని, రిజిస్టర్ లో ట్యాంకర్ల ట్రిప్పుల నమోదు నిర్లక్ష్యంపై సంబందిత ఆప్కాస్ ఉద్యోగిని తక్షణం సదరు విధుల నుండి తొలగించి ఇతర విభాగంలో విధులు కేటాయించాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రిజర్వాయర్ల నుండి ట్యాంకర్ల ద్వారా నీటి అనధికార విక్రయాలు చేస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆకస్మికంగా రిజర్వాయర్ల తనిఖీలు చేస్తామన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తే ట్యాంకర్ నంబర్, డ్రైవర్ వివరాలు, ట్రిప్పులు, సరఫరా చేసిన ప్రాంతం, ప్రజల సంతకాలు, ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కీలకమైన త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉంటే ఇంజినీరింగ్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఆర్ స్టేడియం రిజర్వాయర్ లో పైప్ లైన్ లీకు మరమత్తు చేపట్టి నీటి వృధాని అరికట్టాలన్నారు. సుద్దపల్లి డొంక రోడ్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్, యానాది కాలని, రాజీవ్ గృహ కల్ప ప్రాంతాన్ని పరిశీలించి, బాలాజీ నగర్ లో ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, రాజీవ్ గృహకల్ప, యానాదీ కాలనీల్లో నూతన డ్రైన్, రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఈని ఆదేశించారు. 3 వంతెనల వద్ద ఆర్డీపి మేరకు జరిగిన విస్తరణ ప్రభావిత భవనాల తొలగింపు పరిశీలించి, పెండింగ్ లో ఉన్న మిగిలినవి కూడా తొలగించాలని, రైల్వే ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని, వారి వైపు నుండి చేపట్టాల్సిన పనులను పూర్తి చేయాలని డిఈఈని ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్ చిస్టి, డిఈఈ నాగభూషణం, ఎస్ఎస్ రాంబాబు, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 150 కేంద్రాలలో ప్రశాంతంగా 10 పరీక్షలు : జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి. రేణుక

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా వ్యాప్తంగా బుధవారం నాడు ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు 150 కేంద్రాలలో ఏపీ ఓఎస్ ఎస్ పరీక్షలు 21 కేంద్రాలలో ప్రశాంతంగా జరిగినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి. రేణుక తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27625 విద్యార్థులకుగాను 27478 హాజరైనట్లు, 147 మంది గైరుహాజరైనట్లు, 39 మంది ప్రైవేటు అభ్యర్థులలకు గాను 13 మంది హాజరైనట్లు ఏపీఓఎస్ ఎస్ పరీక్షకు 1039 మందికి గాను 836మంది హాజరైనట్లు రాష్ట్ర పరిశీలకులు, శ్రీమతి. పి. పార్వతి 05 పరీక్షా కేంద్రాలను, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక 07 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ లు 60 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల అర్జీలు రాసే కార్యక్రమం



పెదకాకాని మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గ ఆధ్వర్యంలో గురువారం పెదకాకాని సిపిఐ కార్యాలయం వద్ద అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల అర్జీలు రాసే కార్యక్రమం, 21 శుక్రవారం స్థానిక తహసీల్దార్ కి అర్జీలు ఇవ్వనున్నట్లు పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ తెలిపారు. ఇళ్ల స్థలాల అర్జీలు రాసే కార్యక్రమాన్ని జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, మండే రవీంద్రబాబు, షేక్ ఆశాబి, సిహెచ్ విజయలక్ష్మి, నాయుడు గంగా, అర్థం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చలివేంద్రాన్ని ప్రారంభించిన: ఎమ్మార్వో



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ చలివేంద్రాన్ని మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి గత 25 సంవత్సరాలుగా ఎన్నో సమాజసేవ కార్యక్రమాలు చేస్తున్నారని, అందులో భాగంగా ఈ రోజున ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందించదగ్గ విషయం అన్నారు. అలాగే ఈ వేసవి కాలంలో పల్లెల నుంచి పట్టణానానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి త్రాగునీరు అందించి వారి దాహాన్ని తీర్చటం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం చలివేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముండ్రు సుబ్బారావు, నరేష్, సర్పంచులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపు హేయం

## నిరసనగా ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాము



గుంటూరు మేజర్ న్యూస్ :

ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లపేరుతో ప్రజలపై విద్యుత్ భారాలలు మోపటానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అన్నారు. నేడు 2/7 బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలంలో జగన్ సర్కారుపోయి... బాబు ప్రభుత్వం వచ్చినా... " విద్యుత్ షాకులు" అనే బుక్‌ను ఆవిష్కరించారు. అనంతరం వై.నేతాజి మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలు చేపడుతున్నదని రాష్ట్ర ప్రజానీకం భారీ మెజారిటీతో ఓట్లు టి.డి.పి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. 9 నెలల పరిపాలన కాలంలో జగన్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చినా తర్వాత అదే విధానాలను మరింత తీవ్రంగా అమలు జరుపుతున్నారని సిపియం పార్టీ భావిస్తుంది. ప్రత్యేకించి విద్యుత్ ఒప్పందాల, ఛార్జీల పెంపుకు సంబందించి గత ప్రభుత్వ విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ అలాగే ప్రస్తుతం మంత్రులుగా ఉన్న అనేక మంది వ్యతిరేకిస్తూ కోర్టులకు కూడా వెళ్లడం జరిగింది. దాదాపు 35వేల కోట్ల రూపాయిలు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేసింది. అలాగే అదానితో ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా మరింతగా స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో ప్రజలపై మరింతగా అదనపు భారాలు మోపటానికి కారణం అయ్యింది. ఆ రోజు విధానాలను వ్యతిరేకించి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత దానికి భిన్నంగా వ్యవహరిస్తారని భావించారు. కాని అదే విధానాలను, అదే కంపెనీలతో కూడా కంటిన్యూ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రెండు విడతలుగా ప్రజలపై 15,485 కోట్ల భారం వేశారు. మళ్ళీ 2024%-%25 సం?రానికి సంబంధించి సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదనను సిద్ధం చేసింది. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వ విధానాలనే అనుసరిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. అదాని ఒప్పందాల విషయంలో అవినీతి జరిగిందని నూయార్క్ కోర్టులో కేసు నడుస్తున్నది. కూటమి ప్రభుత్వం ప్రతిరోజు జగన్ అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఉంటారు. కాని నూయార్క్ కోర్టులో కేసు నడుస్తున్న అదానితో చేసుకున్న ఒప్పందాలపై అవినీతిపై చర్యలు తీసుకుసుకోవడానికి, ఆ ఒప్పందాలను రద్దు చేయడానికి, సొమ్మును రికవరీ చేయడానికి తీసుకున్న చర్యలు శూన్యం. అదానితో చేసుకున్న ఒప్పందాలను ప్రక్క దేశాలలో రద్దు చేసుకున్న పరిస్థితి ఉంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు లక్ష 10వేల కోట్ల రూపాయిలు విద్యుత్ భారం రానున్న కాలంలో ప్రజలపై భారం పడబోతున్న అదానీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. పైకి ఒకరిపై ఒకరు మాట్లాడుతున్నా అదాని విషయంలో, కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేసే విషయంలో రెండు ప్రభుత్వాలు ఒక్కటేనని అర్థమవుతుంది. అదానితో చేసుకున్న ఒప్పందాలు, ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారాలుతో కూడిన వివరాలతో పార్టీ బుక్‌లెట్ రూపంలో తీసువచ్చిందన్నా రు. భవిష్యత్‌లో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపియం చేసే ఆందోళనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామారావు, ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుణాలలో భక్తులను ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు అన్న సబ్ ఇన్స్పెక్టర్

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**



వినుకొండ నియోజకవర్గం.బొల్లపల్లి మండలం.నేడు బొల్లపల్లి తిరునాళ కు వచ్చే భక్తులకు, ప్రజలకు నా ముఖ్య విజ్ఞప్తి. జిల్లా కంచి శీను ఆదేశాల మేరకు తిరునాళలో ఎటువంటి అవంచానియ కార్యక్రమాలు కానీ అసంఘిక కార్యక్రమాలు కానీ గొడవలు కానీ చేస్తే సహించి లేదు ఎవరుఅయినా చట్టన్ని ఉల్లగిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసు కోగలం అని ఎస్సై.బాలకృష్ణ తెలిపారు.

### సత్తెనపల్లి రానున్న కేంద్రమంత్రి పెమ్మసాని

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణానికి కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ఈనెల 22న సత్తెనపల్లి రానున్నారు. పట్టణంలోని సుమారు రెండు కోట్ల తొంబై లక్షల రూపాయల (2.90సీఆర్) వ్యయంతో పోస్టల్ శాఖ హెడ్ ఆఫీస్ నూతన కార్యాలయానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. శంకుస్థాపన అనంతరం వెంకటేశ్వర గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించినటువంటి కార్యక్ర మంలో స్థానిక శాసనసభ్యులు కన్న లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలుతో పాటు పాల్గొననున్నారు.

# సర్వతోముఖాభివృద్ధితోనే స్వర్ణాంధ్ర సాధ్యం

**-షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ**



షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీని సత్కరిస్తున్న కెఎల్ బిఎ (ఐఎఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య తదితరులు.

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో బుధవారం బిఎ (ఐఎఎస్) విభాగం అధ్వర్యంలో ది డెవలప్మెంట్ మోడల్స్ ఆఫ్ అమరావతి అండ్ హైదరాబాద్ ఏ హిస్టారికల్ ఆస్పెక్ట్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విజన్ 2020 పేరుతో అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తును అంచనావేసి ప్రణాళికా బద్ధంగా హైదరాబాదును ప్రపంచపటంలో నిలబెట్టిన పాలనాదక్షులు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.. కేవలం 15 సంవత్సరాలలో విజన్ 2020 అమలు చేసిన నాయకత్వ పటిమ వున్న వ్యక్తికి స్వర్ణాంధ్ర 2047 సాధించటం కష్టమేమీ కాదన్నారు. హరప్పా నాగరికత కాలం నుండి నేటి వరకూ ప్రపంచ చరిత్రలో ఏ రాజధాని నగరాలు చూసినా నదీ తీరాలలోనే వృద్ధిచెందాయన్నారు. దానికి అనుగుణంగానే నూతనం గా ఏర్పాటైన అమరావతి రాజధాని కూడా కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోనే ఏర్పాటైందన్నారు. ఎలాంటి అభివృద్ధికైనా నీరే మూలాధారం కావడమే దీనికి ప్రధాన కారణమన్నారు. సమాజంలోని విద్యా, పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, వ్యవసాయ, సాంస్కృతిక రంగాలు అన్ని సర్వతోముఖాభివృద్ధి సాధిస్తే స్వర్ణాంధ్ర 2047 సాకారమవడం సులభమౌతుందన్నారు. కెఎల్ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ నిర్దిష్టమైన మౌలిక వసతులు కల్పనతోనే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్ళీ అమరావతి అభివృద్ధికి 2047 స్వర్ణాంధ్ర డాక్యుమెంటును తయారుచేసి అభివృద్ధిని పరుగులు తీరుస్తున్నాయన్నారన్నారు. ఉప విభాగాధిపతి డాక్టర్ .కె.అనిల్ కుమార్, కాంపిటేటివ్ పరీక్షల శిక్షణ విభాగాధిపతి పి.శ్రీనివాసరావు, విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 23న నిరుద్యోగ యువతకు జాబు మేళ..

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గురజాల నియోజకవర్గం ప్రజానీకానికి సదుద్దేశంతో అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ది.23-3-2025 న ఆదివారం మెగా జాబు మేళ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 10 నుంచి 15 కంపెనీలు పాల్గొంటాయి. అర్హత పదవ తరగతి ఆ పైన చదువుకున్న యువతీ, యువకులు విద్యా అర్హత కలిగిన వారు అర్హులు. ఇందుకుగాను గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండల పరిధిలోని టి.ఎస్ రెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిరంతరం మీకోసం మీ.. అర్వత్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ కంపెనీవారు యువతకు ఉద్యోగ అవకాశాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కళాశాల డైరెక్టర్ యలమందారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుత, పూర్వ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో ఏర్పాటు చేయాలనీ కంపెనీ డైరెక్టర్ యలగాల కృష్ణంరాజు ఆశిస్తున్నారు. జాబు మేళ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురు గల వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### కళ్యం టౌన్షిప్ బాలాజీ టవర్స్ నందు గ్యాస్ లీక్ ...

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలోని కళ్యం టౌన్షిప్ నందు బాలాజీ టవర్స్ లో ఉన్న బాలాజీ టవర్స్ లో ఫ్లాట్ నెంబర్ 201 లో గ్యాస్ లీక్ అవడం జరిగింది. ఈ సమయంలో ఇంటిలో వారు బయటికి వెళ్ళేటప్పుడు గ్యాస్ ఆఫ్ చేయకుండా వెళ్ళటంతో లీకై మంటలు, అపార్ట్మెంట్లో ఉన్నవారికి గ్యాస్ వాసన రావడంతో గమనించిన పక్క వారు, వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందజేయగా, ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో వచ్చి మంటలు చల్లార్చడం జరిగిందని తెలిపారు. గ్యాస్ లీక్ వల్ల రూ.15,000 నష్టం జరిగిందని, పెను ప్రమాదం తప్పిందని ఫైర్ సిబ్బంది తెలిపారు.



## రైతులకు వెదురు పెంపకం పై శిక్షణ కార్యక్రమం



నూజెండ్ల మేజర్ న్యూస్ :- మండలంలోని రవ్వారం గ్రామంలో సిహెచ్.వి.రమణారెడ్డి జిల్లా ఉద్యాన అధికారి పల్నాడు వారి ఆధ్వర్యంలో రైతులకు వెదురు పెంపకం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా డాక్టర్ దేవమునిరెడ్డి, సంయుక్త ఉద్యాన సంచాలకులు, ఉద్యాన కమిషనర్ ఆఫీసు గుంటూరు నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవముని రెడ్డి మాట్లాడుతూ వెదురు తోటల పెంపకానికి భవిష్యత్తులో మంచి మార్కెట్ ఉండి రైతులకు మంచి వరంగా మారుతుందని భరోసా ఇచ్చారు. మన ప్రాంతానికి వెదురులోని రకాలైనటువంటి తుల్దా, బాల్కోవ మరియు బ్యాంబుస వంటి రకాలు అనువైనవిఅని అన్నారు. ఎకరానికి 160 మొక్కలు నాటడం జరుగుతుంది. ఒక రైతుకి గరిష్టంగా 25 ఎకరాల వరకు సబ్సిడీ ఇవ్వడానికి అర్హత ఉన్నదిఎకరానికి రెండు సంవత్సరాలలో 24 వేల రూపాయలు వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా వెదురు మొక్కలు పొలం గట్ల వెంబడి నాటుకున్న వారికి కూడా సబ్సిడీ అందజేయడం జరుగుతున్నది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వి.వెంకటేశ్వర్లు వెదురు పండించే రైతు సత్తెనపల్లి వారు మాట్లాడుతూ వారి యొక్క అనుభవాలు వెదురు పెంపకంలో గల మెలకువలు రైతులకు వివరించారు. షేక్ నబీ రసూల్ ఉద్యాన అధికారి వినుకొండ వారు మాట్లాడుతూ వెదురు పెంపకానికి ప్రభుత్వం వారు ఇస్తున్న రాయితీలను అదేవిధంగా ఆసక్తి కలిగిన రైతులు వారి యొక్క పొలం పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత రైతు సేవా కేంద్రం యందు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం నందు షేక్ సుగుణ బేగం మండల వ్యవసాయ అధికారి నూజెండ్ల వారు, జిల్లా నందలి ఉద్యాన అధికారులు వై మోహన్, ఉద్యాన అధికారి గురజాల, డి నవీన్ కుమార్ ఉద్యాన అధికారి నరసరావుపేట, విశాల్ ఉద్యానాధికారి చిలకలూరిపేట, సురేష్ కుమార్ ఉద్యాన అధికారి మాచర్ల, శ్రీ నిత్య ఉద్యాన అధికారి పెద్దకూరపాడు వారు పాల్గొన్నారు. అదేవిధంగా గుంటూరు బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల నుండి రైతుల కూడా పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులు మందులు తప్పక తీసుకోవాలి



తెనాలి, మేజర్ న్యూస్ రాష్ట్ర టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ తాళ్లూరి రమేష్ బుధవారం పట్టణంలోని క్షయ వ్యాధిగ్రస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తొలుత నందుల పేట యు పి హెచ్ సి, పద్మసాలిపేట యు పి హెచ్ సి, తదుపరి సుల్తానాబాద్ యుపిహెచ్ సి పరిధిలో క్షయ వ్యాధిగ్రస్తులు నివసిస్తున్న ఇంటిని సందర్శించి క్షయ వ్యాధిగ్రస్తులకు అందుతున్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొండి టీబీగ్రస్తులను, బ్రెయిన్ టీబీ వ్యాధిగ్రస్తుని, అబ్డామినల్ టీబీవ్యక్తిని సందర్శించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు వారి ఇబ్బందిని బట్టి తగు సూచనలు అందించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఒక్కరోజు కూడా మందులు ఆపకుండా ఉండే విధంగా టీబీ సిబ్బందికి సూచనలు అందించారు. మందులు సక్రమంగా వస్తున్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధిగ్రస్తుని యొక్క మందులు వాడుతున్న విధానం సంబంధించిన కార్డ్స్ ను పరిశీలించారు. తొలుత నందుల పేట యు పి హెచ్ సి లో ఉన్న క్షయ వ్యాధి గ్రస్తులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినారు క్షయ వ్యాధి సిబ్బందికి తగు సూచనలు చేస్తూ ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తునికి సకాలంలో మందులు అందే విధంగా పర్యవేక్షించాలని డాట్స్ పద్ధతిలో క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు మింగించాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పర్యవేక్షణలో జాయింట్ డైరెక్టర్ వెంట తెనాలి టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్, ల్యాబ్ సూపర్వైజర్ ఎం లక్ష్మీ హెల్త్ విజిటర్స్ వి వి దిలీప్ కుమార్, కే భార్గవి, వనజ, ఏఎన్ఎమ్స్ ,ఆశాలు పాల్గొన్నారు

## డ్రగ్స్ వద్దు అంటున్న సత్తెనపల్లి పోలీసులు

### ఫ్లాష్ మాబ్ చేసిన విద్యార్థులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : సత్తెనపల్లి తాలూకా సెంటర్ వద్ద డ్రగ్స్ వద్దు బ్రో శక్తి యాప్ పై ప్రజలలో అవగాహన కార్యక్రమం చేపట్టారు సత్తెనపల్లి పోలీసులు. అనంతరం విద్యార్థులు ఫ్లాష్ మాబ్ సోషల్ మెసేజ్ ఇస్తూ అలరించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ సంధ్యారాణి మాట్లాడుతూ డ్రగ్స్ ఏ విధంగా యువతపై ప్రభావం చూపిస్తాయో, వారి జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయనేది వివరించారు. శక్తి యాప్ గురించి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఐ బ్రహ్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో వాయిదా పడ్డ బహిరంగ వేలం పాటలు



పెదకాకాని,మేజర్ న్యూస్ :- శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం జరగవలసిన మిగిలిన ఇ- టెండర్, సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు బుధవారం నిర్వహించగా సరైన ధరలో కోట్ చేయకపోవడంతో పాటలు నిలిపివేసినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. మరలా తిరిగి ఈనెల 27న నిర్వహించబడుందని తెలిపారు.

## సత్తెనపల్లిలో డిజిటల్ బారికెడ్లు ప్రారంభం





సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలో ఈ డిజిటల్ బారికెడ్స్ డి.ఎస్.పి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిజిటల్ బారికెడ్స్ సీసీ కెమెరా క్యాప్చరింగ్, డిజిటల్ మైక్ సిస్టం కలదని, దాదాపు 3000 బారికెడ్స్ ను జిల్లాలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకి వీటిని తీసుకొచ్చామన్నారు.పట్టణం లోని ముఖ్యమైన చోట్ల వీటిని పెట్టడం జరుగుతుంది. వీటివల్ల పరిసరాలలో ఏమైనా గొడవలు, సంఘటనలు జరిగిన సీసీ కెమెరాలో రికార్డు అవుతుందన్నారు.గొడవ జరిగే సమయంలో కానిస్టేబుల్స్ అందుబాటులో లేకపోతే వాళ్లకి ఫోన్ చేసి ఆ ఘటన స్థలానికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఇవి సోలార్ సిస్టం ద్వారా కెమెరాలకు కరెంట్ 36 గంటలు చార్జ్ అవుతుంది 58 గంటల నుంచి 60 గంటలు పనిచేయడం జరుగుతుందన్నారు .ఈ డిజిటల్ బారికెడ్స్ సీసీ కెమెరా 20 మీటర్స్ వరకు క్యాప్చరింగ్ చేయడం జరుగుతుందన్నారు.అమరావతి ఘాట్ మొదట ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమం తో పాటు ఎస్పీ సహకారంతో మీతో మేము అనే ప్రోగ్రాం ని పబ్లిక్ లోకి తీసుకెళ్తున్నామని,మీతో మేము అంటే ప్రజల వద్దకు మేము ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ వద్ద ఈ ఎల్ ఈ డిస్ప్లే ని పెడుతున్నామని తెలిపారు.ముఖ్యంగా డ్రగ్స్ అవగాహన గురించి హెల్మెట్స్ గురించి ఈ డిజిటల్ డిస్ప్లేలో ప్లే అవుతుందన్నారు.డిజిటల్ స్లేట్ లో ముఖ్యంగా డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ప్లే అవుతుందని, పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి చెడిపోతున్నారు . విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని విన్నవించారు . ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు ఎస్సైలు, సిఐలు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీలో మూడవ రోజు స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

## మంగళగిరి 4వవార్డు, తాడేపల్లి 2వ వార్డులో స్వచ్ఛ మంగళగిరి నిర్వహించిన అధికారులు, నాయకులు

మంగళగిరి మేజర్ న్యూస్: స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళగిరి పట్టణం 4వ వార్డులోని ఆంజనేయ స్వామిగుడి, గవర్నమెంట్ స్కూలు, ఎస్టీ కాలనీ, ద్వారకా నగర్, జెండా చెట్టు సెంటర్, తాడేపల్లి పట్టణం 2వ వార్డులోని డీమార్ట్ ఏరియాలో అధికారులు, కూటమి నాయకులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్త సేకరణపై స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ యస్. అలీం బాషా మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగర ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ ఖాళీ స్థలాల్లో వేయవద్దని సూచించారు. మున్సిపల్ వాహనాల్లోనే చెత్తను వేయాలన్నారు. నగర ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె శకుంతల, సెక్రటరీ యం దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, అసిస్టెంట్ ఇంజినీర్ అనూష, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుస్మిత, శానిటరి ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మునగాల నాగేశ్వరరావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, దారా దాసు, తిరుమలశెట్టి మురళీకృష్ణ, ఓలేటిరాము, వాకా మాధవరావు, భోగి కోటేశ్వరరావు, నల్లగొర్ల శివరామకృష్ణ, బాపనపల్లి వాసు, గోసాల రాఘువ, పేరం ఏడుకొండలు, పిల్లెల్ల నాగరాజు, సారమేకల గంగాధరరావు, పిల్లెల్ల గంగాధర్ రావు, తుళ్లూరు శివశంకర్, తాడిబొయిన భాస్కర్, కొయ్యగూర మల్లేశ్వరరావు, కాటాబత్తుల నిర్మల, ఆడపా నరేష్, అన్నెం కుసుమ, గాజుల కృష్ణ, పత్రిపల్లి కృష్ణవేణి, క్రిష్ణ వందన, శివ రాజేష్ రెడ్డి, బెజ్జం రామకృష్ణ, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, అద్దంకి మురళి, షేక్ సలాం, సుధాకర్, సీమాన్న, జి అంకాలరావు, కోర్రపాటి విజయ్, గాజుల కృష్ణ, కోగంటి వెంకటేశ్వరరావు, తురుమెళ్ళ రామకృష్ణ, పోలిశెట్టి సోమ సుందర్ రావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, కంతేటి విజయ్ చంద్, గుంటుపల్లి ఆంజనేయులు, సత్యనారాయణ, జగన్, వందన , సంపత్, రామారావు, యార్లగడ్డ ప్రసాద్, ఎర్రం శ్రీనివాస్, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పల్నాడు ప్రాంతానికి మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరు

### ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పల్నాడు ప్రాంతానికి 3 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ ఓబిలు) మంజూరు - నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ గెజిట్ ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం - పల్నాట రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం వద్ద ఎంపీ లావు కృషి అనీర్వచనీయం - కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కు, సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుపల్నాడు ప్రాంతంలో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ప్రమాదాలకు, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా,, మూడుచోట్ల లెవెల్ క్రాసింగ్ గేట్లు వద్ద.. ఆర్ఓబి ( రైల్వే ఓవర్ బ్రిడ్జిలను) కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి సంబంధించి గెజిట్ ను రైల్వే శాఖ ఈరోజు విడుదల చేసింది. పల్నాడులో ప్రజా సౌకర్యార్థం ఎల్ సి గేట్లు వద్ద ఆర్ఓబీలు మంజూరు చేయాలని కోరుతూ.. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిపాదనను రైల్వే శాఖకు పంపించడం జరిగింది. ఈ అభ్యర్ధన మేరకు ఈరోజు కేంద్ర ప్రభుత్వం మూడు ఆరోబీలను మంజూరు చేయటం జరిగింది. మంజూరు అయిన ఆర్ఓబీల వివరాలు : గుంటూరు - నడికుడి సెక్షన్ లో1. సత్తెనపల్లి - అమరావతి రోడ్ లో పెదకూరపాడు యార్డు వద్ద.. ఎంసీ నెంబర్ : 27 వద్ద, 2. వెన్నదేవి - కంకాణాల పల్లి రోడ్లో సత్తెనపల్లి - రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య ఎల్ సి నెంబర్ : 40 వద్ద, 3.దాచేపల్లి - కేశానుపల్లి రోడ్లో తుమ్మల చెరువు - నడికుడి స్టేషన్ల మధ్యలో ఉన్న ఎల్ సి : 81 వద్ద లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ఆర్ఓబీలు మంజూరయ్యాయి. పల్నాడువ్యాప్తంగా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద జరిగే ప్రమాదాలు, నిరంతర ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా వీటి స్థానంలో ఆర్ఓబీలు మంజూరు చేయడం కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిర్వచనీయమైనా కృషి చేస్తూ వీలు కుదిరినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను, జిఎం, డిఆర్ఎం లను కలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ మూడు ఆర్ఓ బీలు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శ్రీకృష్ణదేవరాయలు ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు పల్నాడు జిల్లా కలెక్టర్



**నకరికల్లు మేజర్ న్యూస్**

వేసవికాలం దృష్ట యుత జిల్లా కలెక్టర్ అరుణ బాబు ఆదేశాల మేరకు నకరికల్లు ఎంపీడీవో జి కాశయ్య సూచనలను అను సరించి మండలంలోని ప్రభుత్వ కార్యాల యాలయములు మరియు సచివాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించే అన్నారు.. ఈ సందర్భంగా అన్ని సచివాలయాలయము లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ ఓ ఆర్ డి శివప్ర సాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచిం చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా నకరి కల్లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మరియు సచివాలయం వద్ద మంచినీటి చలివేంద్రాలయము లను ఏర్పాటు చేయటం జరిగిందని శివప్రసాద్ తెలిపారు.

## మంచినీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:

మాచర్ల పట్టణంలోని 13వ వార్డు ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లాలని అనుకుంటున్నా తరుణంలో ఎమ్మెల్యే వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలు తాగునీటి సమస్యను ఎమ్మెల్యేకి అర్జీ ద్వారా తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మంచినీటి మోటర్ రిపేర్ చేయించి తాగునీరు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో 13వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి స్పందించిన తీరుకు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి : కమిషనర్



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు మార్చి 31 లోగా ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలు చెల్లించాలని కమిషనర్ వేణుబాబు మాచర్ల పట్టణ ప్రజలకు తెలియ జేశారు. మార్చి 31 లోగా చెల్లిస్తే వారికి ఎలాంటి వడ్డీలు ఉండవని తెలిపారు.

## వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండండి

**జి జి హెచ్ వైద్యురాలు డాక్టర్ రావూరి మౌనిక వెల్లడి**

**ఆదమరిస్తే డిహైడ్రేషన్ వ్యాధులు వచ్చే అవకాశం**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జి.జి. హెచ్ లోని ఆయుష విభాగం, యునాని వైద్యాధికారిణి డాక్టర్ రావూరి మోనిక అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో వచ్చే వ్యాధులు, లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె మీడియాకు వివరించారు. వేసవిలో



సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుందన్నారు. దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయన్నారు. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నిరసించి జ్వరము, వాంతులు, విరోచనాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాలన్నారు. బట్టలు వదులు చేసి చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలని, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలన్నారు. గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలన్నారు. ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్ ను తయారు చేసుకొని నీరసంగా ఉన్నప్పుడు తీసుకోవచ్చన్నారు. వేపుడు పదార్థాలు టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తగ్గించాలన్నారు. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. పుచ్చకాయ, కొబ్బరి బొండం, తాటి ముంజలు, కీర దోస వంటివి నీటి శాతం పెంచి అధిక లవణాలను శరీరానికి అందిస్తాయన్నారు. ఎండలోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు ధరించి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాలన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని యూపీహెచ్సీలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మోనిక విజ్ఞప్తి చేశారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా స్వయం ఉపాధి అమలు

- పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ వెల్లడి
- అన్ని ప్రాధాన్యతారంగాలకు రుణం అందజేశాం
- లీడ్ బ్యాంకు మేనేజర్ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




ప్రభుత్వం ప్రజల జీవనోపాదులను మెరుగుపర్చి పేదరికాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు, పరిశ్రమల ప్రోత్సాహానికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధి రేటులో జిల్లాను ముందంజలో ఉండేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధ్యక్షతన డిసెంబరు త్రైమాసికంకు సంబంధించిన జిల్లా కన్సల్టేటీవ్ కమిటీ సమావేశం (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (డీఎల్ఆర్సీ) సమావేశం జరిగింది. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024 %-% 25 లో భాగంగా 2024 డిసెంబరు 31 త్రైమాసికం వరకు సాధించిన పురోగతి వివరాలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి కి లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి తెలియజేస్తూ వ్యవసాయరంగానికి రూ.13,613.86 కోట్ల రుణ లక్ష్యానికి రూ. 12,565.67 కోట్లు (92.30శాతం), ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 9,495.21 కోట్లు రుణ లక్ష్యానికి 8,792.15 కోట్లు (92.59 శాతం) మొత్తంగా ప్రాధాన్యతా రంగానికి రూ. 24,501.93 కోట్ల రుణ లక్ష్యానికి రూ. 21,855.44 కోట్ల (89.19 శాతం) సాధించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు పీ ఎం ఎస్ బీ వై, క్రింద 54,883 నమోదు చేసుకోగా, పీ ఎం జే జే బీ వై క్రింద 27,452 మంది నమోదు చేసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణ పథకాలైన పీఎం విశ్వకర్మ పథకంలో 2025 మార్చి 7 తేది నాటికి 417 మందికి రుణాలు అందజేసినట్లు, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 1041 మందికి రుణాలు ఇచ్చినట్లు, పీఎంఈజీపీ పథకం ద్వారా 112 మంది లబ్దిదారులకు (110 శాతం లక్ష్యం సాధించినట్లు) అలాగే పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా 31 మంది లబ్దిదారులకు రుణాలు అందించినట్లు తెలిపారు. సమావేశం అజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోను ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రాయితీతో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నందున దీనికి అనుగుణంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా రాజధాని ప్రాంతంలో భాగమైనందున పరిశ్రమల ప్రోత్సాహానికి సంబంధించి ఎక్కువ అవకాశం ఉన్నందున బ్యాంకర్లు విరివిరిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు తప్పనిసరిగా అన్ని బ్యాంకులు ముఖ్యంగా ఎస్బీఐ, పీఎన్బీ, ఇండియన్ బ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. కౌలు రైతులకు రుణాలు మంజురులో చాలా బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటంలో వెనుకబడి ఉన్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను గమనించి వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. భూ యజమానులకు కాకుండా పొలం సాగు చేస్తున్న కౌలు రైతులకు మాత్రమే పంట రుణాలు బ్యాంకర్లు మంజూరు చేయాలన్నారు. జిల్లా అన్నిరంగాల్లో 15 శాతం పురోగతిని సాధించటానికి బ్యాంకర్లు సహకరించేలా ప్రణాళిక చేసుకోవాలని, వ్యవసాయరంగ ఆధారిత పరిశ్రమలకు అనుబంధ రంగాలకు సేవా రంగాలకు, పారిశ్రామిక రంగానికి సంబంధించిన వాటికి రుణాలు అందజేయాలన్నారు. మహిళలను లక్ పతీ దీదీలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి చేయుత నిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని తెలియజేశారు. ప్రభుత్వం రాయితీతో బీసీ, ఎస్సీ, ఈడబ్యుఎస్, మైనార్టీలకు స్వయం ఉపాధి పథకాలకు ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను గ్రామాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లను సమన్వయం చేసుకొని అర్హులను గుర్తించి నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆమోదించిన యూనిట్లకు రుణాలు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీసీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ డీజీఎం, రీజనల్ హెడ్ ఎస్ జవహర్, ఆర్బీఐ ఎల్డీఓ నవీన్ చిరినేల్లి, నాబార్డు డీడీఎం జి శరత్ బాబు, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధకశాఖ జెడీ నరిసింహారావు,జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మీ, మెప్మా పీడీ విజయలక్ష్మీ, జిల్ రైతుల సంఘం కార్యదర్మి కంచుమాటి అజయ్ కుమార్, సిక్కీ రీజినల్ హెడ్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి - సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి - జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ - సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ - సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు - సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9381968453
వి.లూథర్ - నరసరావుపేట రిపోర్టర్ - సెల్ : 7799382078
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ - సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ - సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ - సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ - సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు - సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ - సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ - సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ - సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ - సెల్ : 9849134987
బి.గురవయ్య - వినుకొండ క్రైం రిపోర్టర్ - సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ - సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ - సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ - సెల్ : 9912818723
పి.మణికంఠ - మాచర్లటౌన్ రిపోర్టర్ - సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ - మాచర్ల క్రైం రిపోర్టర్ - సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ - సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు - యడ్లపాడు రిపోర్టర్ - సెల్ : 8309237441
రమేష్ - క్రోసూరు రిపోర్టర్ - సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ - సెల్ : 98489 26300
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ - సెల్ : 8125125239
నాగరాజు - మంగళగిరి టౌన్ రిపోర్టర్ - సెల్ : 9032258913
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ - సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ - సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.